చిగురుమామిడి : గునుకులపల్లిలో బతుకమ్మ ఎత్తుకున్న హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి సతీశ్ కుమార్

జమ్మికుంట : వావిలాల ప్రచారంలో మాట్లాడుతున్న హుజూరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి

కరీంనగర్ రూరల్ : చేగుర్తిలో జెండాలతో యువకులు

గొల్లపల్లి: రాఘవపట్నం ప్రజాఆశీర్వాద యాత్రలో ధర్మపురి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు స్వాగతం పలుకుతున్న మహిళ లు

చొప్పదండిలో వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్

సుల్తానాబాద్‌రూరల్ : వృద్ధుడిని ఓటు అభ్యర్థిస్తున్న పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి

గడపగడపకూ..

ప్రచారాన్ని హోరెత్తిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థులు

- దూసుకుపోతున్న గులాబీ శ్రేణులు ● కరీంనగర్‌లో మంత్రి గంగుల విస్తృత ప్రచారం
- చొప్పదండిలో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ● చిగురుమామిడిలో ఎమ్మెల్యే సతీశ్ కుమార్
- హుజూరాబాద్‌లో పాడి కౌషిక్‌రెడ్డి ప్రచారం ● నీరాజనం పడుతున్న జనాలు

కరీంనగర్ రూరల్ మండలం చేగుర్తి ప్రచారంలో డప్పు కొడుతున్న కరీంనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల కమలాకర్

పెద్దపల్లి, నవంబర్ 4 (నమస్తే తెలంగాణ) : అసెంబ్లీ ఎన్నికలు తరుముకొస్తున్న తరుణంలో బీఆర్ఎస్ అభ్యర్థులు ప్రచారంలో జోష్ పెంచారు. ఊరూవాడ కలియదిరుగుతున్నారు. రాత్రివేళల్లో కూడా గల్లీలను చుట్టేస్తున్నారు. గడగడపకూ వెళ్లి కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తున్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోనూ చూపుతూ మళ్లీ గెలిపిస్తే చేయబోయే పనులను ఏకరువుపెడుతున్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులను నమ్మితే నష్టపోకతప్పదని సూచిస్తూ ముందుకుసాగుతున్నారు.

- పెద్దపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి ప్రచారంలో జెట్ స్పీడ్‌తో దూసుకెళ్తున్నారు. ఓ వైపు పార్టీలో చేరికలపై దృష్టిపెడుతూనే ముమ్మరంగా క్యాంపెయినింగ్ చేస్తున్నారు. వృద్ధులు, మహిళలు, యువతను ఆత్మీయంగా పలుకరిస్తూ ముందుకుసాగుతున్నారు. శనివారం రాత్రి సుల్తానాబాద్ మండలం నీరుకుళ్లలో ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి మ్యానిఫెస్టోనూ చూపుతూ బీఆర్ఎస్ గెలిస్తే చేపట్టనున్న పథకాలను వివరించారు. కారు గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. తనను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని, కష్టాల్లో తోడుంటానని భరోసానిచ్చారు. సుల్తానాబాద్‌లో పెద్దపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి సర్దార్ రవీందర్‌సింగ్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. పెద్దపల్లి మండలంలోని పాలితం పుట్టపల్లి గ్రామాల్లో దాసరి సతీమణి పుష్పలతా ప్రచారం చేశారు. మిరపతోటల్లో మహిళా కూలీలను ఓట్లు అభ్యర్థించారు. పెద్దపల్లి పట్టణం 16వ వార్డులో మున్సిపల్ చైర్పర్సన్ దాసరి మమతారెడ్డి విస్తృత ప్రచారం చేశారు. దాసరి మనోహర్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.
- రామగుండం నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ ప్రచారంలో దూసుకెళ్తున్నారు. శనివారం గోదావరిఖని తిలక్‌నగర్ డౌన్‌లో గల కమ్యూనిటీ హాల్‌లో ఆరె కటిక, మాల, గాండ్ల కుల సంఘాలతో వేర్వేరుగా ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించారు. చేపట్టిన అభివృద్ధి పనులను ఏకరువు పెట్టారు. మళ్లీ గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే పలువురు కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఆయన సమక్షంలో గులాబీ పార్టీలోకి చేరారు. రామగుండం నగర పాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యురాలు తన్నీం భాను 32వ డివిజన్ పరిధిలోని ఎల్‌బీ నగర్‌లో మహిళలతో కలిసి ఇంటింటా ప్రచారం చేపట్టారు.
- మంథని నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ జోరుగా ప్రచారం చేస్తున్నారు. శనివారం తన సతీమణి, మంథని మున్సిపల్ చైర్పర్సన్ పుట్ట శైలజతో కలిసి పట్టణంలో క్యాంపెయినింగ్ చేశారు. బోయినిపేట, దుబ్బగూడెం, తెనుగువాడ, గొల్లగూడెం ఏరియాల్లో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. వృద్ధులు, మహిళలను ఆత్మీయంగా పలుకరిస్తూ తన హయాంలో చేపట్టిన పనులను వివరించారు. అలాగే కమాన్‌పూర్, మంథని, ముత్తారం మండలాల్లో స్థానిక బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు విస్తృత ప్రచారం చేశారు. అన్నివేళలా అండుబాటులో ఉండే పుట్ట మధూకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

కరీంనగర్ రూరల్ : చేగుర్తి ప్రచారంలో కరీంనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల కమలాకర్, నాయకులు

కోనరావుపేట : వెంకట్రావుపేట గ్రామంలో వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థికి స్వాగతం పలుకుతున్న మహిళ లు

మంథని : బోయినిపేటలో ర్యాలీగా వస్తున్న మంథని బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్

కరీంనగర్ మండలం చేగుర్తిలో బీఆర్ఎస్ అభ్యర్థి గంగులకు స్వాగతం పలుకుతున్న మహిళ లు

కోల్‌సిటీ : గోదావరిఖని ఎల్‌బీ నగర్‌లో ప్రచారం చేస్తున్న నగర పాలక కో ఆప్షన్ తన్నీం భాను, మహిళ లు

పెద్దపల్లి టౌన్: ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డికి మద్దతుగా వృద్ధురాలును ఓటు అభ్యర్థిస్తున్న పెద్దపల్లి మున్సిపల్ చైర్పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి

సిరిసిల్ల టౌన్ : సిరిసిల్ల పట్టణంలో మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా నినదిస్తున్న బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, నాయకులు

సిరిసిల్ల రూరల్: మల్లాపూర్‌లో ప్రచారం చేస్తున్న సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ప్రజాప్రతినిధులు నేతలు

చేగుర్తి ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ జెండాలతో కళాకారులు నృత్యం చేస్తున్న వృద్ధురాలు